ANN తెలుగు
# మహా పత్రిక
9-4-2026









## తల్లి ఆరోగ్యంతోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో సేఫ్ మదర్స్ డే" లో భాగంగా బుధవారం వరంగల్ సీకేఎం మెటర్నిటీ హాస్పిటల్ నిర్వహించిన సేఫ్ మదర్ డే కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.

03



## ఘనంగా సురక్షిత మాతృత్వ దినోత్సవం

మహిళల ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన అంశాల పై మహిళలకు సమగ్ర అవగాహన కల్పించడం అత్యంత అవసరమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన సురక్షిత మాతృత్వ దినోత్సవ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు.

04

## ఓరుగల్లు ఎయిర్ పోర్ట్‌కు..

# మూడునెలల్లో ముహూర్తం

- ఉత్తర తెలంగాణ వాసుల దశాబ్దాల కల సాకారం!
- కేంద్రమంత్రుల ప్రకటనతో జోష్

వరంగల్ ఎయిర్ పోర్ట్ పనులకు త్వరలో శ్రీకారం చుట్టనున్నారు. మూడు మాసాల్లో పనులు ప్రారంభించబోతున్నామని కేంద్రమంత్రులు ఇద్దరూ ఒకేసారి ప్రకటించగా, వచ్చే ఏడాది చివరినాటికి ఓరుగల్లు నుండి విమానాలు రయ్ రయ్ మంటూ ఎగరనున్నాయి. తెలంగాణలో ఇక ఒకే ఒక్క విమానాశ్రయం అనే మాట వినిపించదని, రాష్ట్రంలోని ప్రధాన జిల్లాల నుంచి విమానాలు ఎగిరే రోజులు అతి దగ్గర్లోనే ఉన్నాయని కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, కె. రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. వరంగల్‌లో మరో మూడు నెలల్లోనే పనులు ప్రారంభిస్తామని ఉద్ఘాటించిన మంత్రులు.. తెలంగాణ గగనతల వికాసానికి కేంద్రం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని చాటిచెప్పారు." బుధవారం ఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సంయుక్తంగా మీడియా సమావేశాన్ని నిర్వహించి, రాష్ట్రంలోని పలు పెండింగ్ విమానాశ్రయాల పురోగతిని వివరించారు.

06 - వరంగల్, మహా



## ఎన్యూజే జాతీయ సెమినార్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ శబరీష్

**మహా వరంగల్ బ్యూరో:** నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఇండియా జాతీయ సమావేశాల ఈ నెల 23, 24 తేదీలలో హైదరాబాద్ లో నిర్వహించనున్న టీఎస్ జేయు ఎన్ యు జె (ఐ..) జాతీయ సమావేశాల దృష్ట్యా తెలంగాణా స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా శాఖ పోస్టర్ ను బుధవారం జిల్లా ఎస్పీ డా.శబరీష్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ జిల్లా అధ్యక్షులు చిర్రగొని ఉదయ్ ధీర్, కార్యదర్శి పోతుగంటి సతీష్ ద్వారా యూనియన్ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు, నేషనల్ యూనియన్ ఆఫ్ ఇండియా అనుసంధానంగా తెలంగాణా రాష్టంలో టీఎస్ జేయూ యాంటీ నార్కోటిక్స్ "సే నో టూ డ్రగ్స్ 2కే రన్ " లాంటి ఎన్నో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను విని ఎస్పి ప్రశంసించారు. జర్నలిస్ట్ సంఘాలు సమాజ శ్రేయస్సులో భాగం అవడం ప్రజా ప్రయోజన సమస్యల పై అవగాహన కల్పించడం అభినందనీయం అని, దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి జర్నలిస్ట్ ప్రతినిధులను హైదరాబాద్ వేదికగా తెలంగాణా రాష్ట్ర యూనియన్ ఆతిధ్యం ఇవ్వడం రెండు రోజుల సెమినార్ నిర్వహించనుండటం చాలా గొప్ప విషయం అని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న టీఎస్ జేయూ రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీలకు అభినందనలు తెలిపారు.

## ఉగాది డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

### టియుడబ్ల్యూజే వరంగల్ జిల్లా శాఖ

**మహా వరంగల్ బ్యూరో:** టియుడబ్ల్యూ జే ఐజేయు వరంగల్ జిల్లా శాఖ వారు రూపొందించిన ఉగాది డైరీ ని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కలెక్టరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు శ్రీరామ్ రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్, కోశాధికారి కోదాటి గోపాలకృష్ణ, వరంగల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు కందుల శ్రీధర్, వరంగల్ జిల్లా శాఖ ఉపాధ్యక్షులు జన్నుస్వామి, కూర్న వెంకటేశ్వర్లు మహాదేవుని జగదీష్, సహాయ కార్యదర్శులు బొమ్మగాని సతీష్ , చింతనూర్ రాజు, బాదావత్ బాలాజీ, కార్యవర్గ సభ్యులు ఎండి బాబర్, ఎండి అబ్దుల్ అక్రం, ఎండి హుస్సేన్ పాషా, పల్లెల్ల సోమేశ్వరరావు, కంచర్ల కుమార్, కందుల శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి సిద్ధోజు నితీష్ కుమార్ లు పాల్గొన్నారు.




# మెరుగైన శానిటేషన్ పద్ధతులను అవలంబిస్తున్నాం

**నగర మేయర్ గుండు సుధారాణి.. జర్మనీ ప్రతినిధులకు దృశ్య మాధ్యమం ద్వారా వివరణ**





**మహా వరంగల్ బ్యూరో:** గ్రేటర్ వరంగల్ నగరం లో మెరుగైన శానిటేషన్ పద్ధతులను అవలంబిస్తున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో జర్మనీ కే ఎఫ్ డబ్ల్యూ ప్రతినిధులకు శానిటేషన్ అంశం లో భాగమైన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ (ఎస్ డబ్ల్యూ ఎం) పై ఏర్పాటు చేసిన దృశ్య మాధ్యమ సమీక్షా సమావేశం లో మేయర్ పాల్గొని బల్దియా అవలంబిస్తున్న విధానాలను తెలియజేశారు. ఈ సందర్భం గా మేయర్ నగరంలో అవలంబిస్తున్న సానిటేషన్ విధానాలను తెలియజేస్తూ తడి పొడి చెత్తను వేరుగా అందించడానికి ప్రజలలో అవగాహన కలిగించడానికి డివిజన్ కు ముగ్గురు చొప్పున వాలంటీర్లను నియమించామని, త్వరలో 150 టి పి డి (టన్స్ పర్ డే) ఎం ఆర్ ఎఫ్ అమలులోకి రానుందని, సి ఒ డి ప్లాంట్ ఏర్పాటు టెండర్ దశలో ఉందని, కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ (సి బి జీ)ప్లాంట్ డి పి ఆర్ దశ లో ఉందని వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ కు సంబంధించిన ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని, క్లస్టర్ స్థాయిలో చేపట్టాల్సి ఉంటున్నందున అనుమతులు లభించగానే ప్రారంభిస్తామని, గత సంవత్సరం సాధించిన స్వచ్ఛ ర్యాంకు కంటే మెరుగైన స్వచ్ఛతా ర్యాంకు సాధన కోసం కృషి చేస్తు నగరం లో మెరుగైన పారిశుద్ధ్య పద్ధతులను అమలు చేయడానికి వినూత్నమైన పద్ధతులను అన్వేషి స్తున్నామని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు. అంతకు ముందు జర్మనీ ప్రతినిధులు సానిటేషన్ కు సంబంధించి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ విభాగంలో భాగం గా నగరం లోని శివనగర్ ప్రాంతం లో తడి పొడి చెత్త ను వేరు చేసే ప్రక్రియ పరిశీలన తో పాటు పోతన నగర్ ట్రాన్స్ ఫర్, భవాని నగర్ డి ఆర్ సి సి సెంటర్ పలి వేల్పులలో గల డి ఆర్ సి సి సెంట్రల్ హబ్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్వహిస్తున్న విధానాన్ని సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో జర్మనీ కే ఎఫ్ డబ్ల్యూ ప్రతినిధులు డా.రావు ,రుచి, పరిమల్ తో పాటు సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ మహేందర్ డి ఈ లు కార్తీక్ రెడ్డి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సీపీ

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం ముల్కనూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది సీపీ పనితీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామీణ ప్రజల్లో సైబర్ నేరాల పై అవగాహన పెంపొందించాలని, డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే అరైవ్..అలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనల పై ప్రజలకు అవగహన కల్పిస్తూ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. స్టేషన్ రికార్డులను పరిశీలించిన కమిషనర్ మాట్లాడుతూ గ్రామాల హిస్టరీ షీట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, అధికారులు, సిబ్బంది గ్రామాల పర్యటనలను తరచుగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో , సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సిఐ పులి రమేష్, ఎస్. ఐ రాజు పాల్గొన్నారు.





# తల్లి ఆరోగ్యంతోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం

## ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా కలెక్టర్





**మహా వరంగల్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో సేఫ్ మదర్స్ డే" లో భాగంగా బుధవారం వరంగల్ సీకేఎం మెటర్నిటీ హాస్పిటల్ నిర్వహించిన సేఫ్ మదర్ డే కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. తొలుత హాస్పిటల్‌ను సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న గర్భిణీ స్త్రీలతో నేరుగా మాట్లాడి, వారికి వైద్యులు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే అవసరమైన వైద్య సదుపాయాలు అందుతున్నాయా అనే విషయాన్ని కూడా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తల్లి ఆరోగ్యంతోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం చెందుతుందని తల్లి ఆరోగ్యం సురక్షితంగా ఉండడం సమాజ అభివృద్ధికి అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రతి గర్భిణీ మహిళకు సురక్షిత ప్రసవం జరిగేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. గర్భధారణ సమయంలో మహిళలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, వైద్యుల సూచనలు పాటించడం మరియు పోషకాహారం తీసుకోవడం చాలా అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీ స్త్రీలకు ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలు, పరీక్షలు, మందులు, ఇతర సదుపాయాలను మహిళలు తప్పకుండా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వారికి అవసరమైన సేవలు అందిస్తున్నారని అన్నారు. గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండేలా కుటుంబ సభ్యులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వారి ఆహారం, విశ్రాంతి మరియు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. తల్లి ఆరోగ్యం బాగుంటేనే శిశువు ఆరోగ్యంగా జన్మిస్తాడని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇది దోహదపడుతుందని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యం, శిశు సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులను మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పారు. సేఫ్ మదర్ డే వంటి కార్యక్రమాలు ప్రజల్లో అవగాహన పెంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రతి గర్భిణీ మహిళ సురక్షిత ప్రసవం పొందేలా వైద్యులు సిబ్బంది అందరూ కలిసి పనిచేయాలని, తల్లి శిశువు ఆరోగ్యం కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రజల్లో మరింత చైతన్యం ఏర్పడాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీకేఎం మెటర్నిటీ హాస్పిటల్ సూపర్డెంట్, వైద్యులు, సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, తల్లులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## నూతన గిడ్డంగికి ఈవీఎంల తరలింపు

### తరలింపు ప్రక్రియను పర్యవేక్షించిన కలెక్టర్

**మహా వరంగల్ బ్యూరో:** హనుమకొండ జిల్లాకు సంబంధించిన ఈవీఎంలను బుధవారం ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని తాత్కాలిక గోదాముల నుంచి సుబేదారిలో నూతనంగా నిర్మించిన శాశ్వత గిడ్డంగికి తరలించారు. హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ తరలింపు ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించారు. ఎనుమాముల మార్కెట్ యార్డులో భద్రపరిచిన ఈవీఎంలు, వీవీప్యాట్ బాక్సుల సీళ్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అధికారులు తెరిచారు. అనంతరం పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య ప్రత్యేక వాహనాల్లో వీటిని సుబేదారి రెడ్ క్రాస్ కార్యాలయం వెనుక నిర్మించిన నూతన ఈవీఎం గోదాముకు తరలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అత్యంత పారదర్శకంగా, పటిష్ట భద్రత నడుమ ఈ ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్యపాల్ రెడ్డి, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, తహసీల్దార్లు రవీందర్ రెడ్డి, రాజు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, డిప్యూటీ తహసీల్దార్ శ్యాం కుమార్, రాజకీయ పార్టీల తరపున ప్రతినిధులు శ్యాంసుందర్, రజనీకాంత్, ఎండి నేహాల్, మహమ్మద్ రహీం ఖాన్, వీరానంద్ తదితరులు హాజరై తరలింపు ప్రక్రియను పరిశీలించారు.

## కొండపర్తి గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీస్



**మహా వరంగల్ బ్యూరో:** కొండపర్తి గ్రామ ప్రజల కల నెరవేరింది. వరంగల్ నుండి కొండపర్తి గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీస్ ను బుధవారం వరంగల్ నగరం లోని నాయుడు పెట్రోల్ పంప్ బస్ స్టాప్ వద్ద నుంచి వర్ధన్నపేట శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వర్ధన్నపేట శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు తో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రయాణికులతో కలిసి బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఈ సందర్భంగా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం చేశారు. కొండపర్తి గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీస్ కల్పించడం పై గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కలెక్టర్ కు అలాగే ఆర్టీసీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిఆర్డీఓ రామ్ రెడ్డి, డిపో మేనేజర్ ధరమ్ సింగ్, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, ఎంజీఎం పర్యవేక్షకులు హరిశ్చంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సురక్షిత మాతృత్వ దినోత్సవం

## మహిళలకు ఆరోగ్య సంరక్షణ పై అవగాహన కల్పించాలి: వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

## పాల్గొన్న నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి







**మహా వరంగల్ బ్యూరో:** మహిళల ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన అంశాల పై మహిళలకు సమగ్ర అవగాహన కల్పించడం అత్యంత అవసరమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన సురక్షిత మాతృత్వ దినోత్సవ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు సంబంధించి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య సేవలు, వివిధ ఆరోగ్య పరీక్షలు, కార్యక్రమాల గురించి డాక్టర్ అప్పయ్య మరియు ప్రోగ్రాం అధికారి డాక్టర్ రుబీనాలపవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ గర్భధారణకు ముందే మహిళల్లో ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల వినియోగంపై అవగాహన పెంపొందించడం కీలకమని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో వైకల్యాలు, ఆటిజం వంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో, గర్భధారణ ప్రణాళిక దశలోనే సరైన పోషకాహారం, వైద్య సలహాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.రక్తహీనత (అనీమియా), సికిల్ సెల్ వంటి వ్యాధులపై ప్రజల్లో చైతన్యం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వరంగల్ ప్రాంతంలో హిమోగ్లోబిన్ లోపం కేసులు తక్కువగా ఉన్నప్పటికీ, నిర్లక్ష్యం చేయకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.ˇర్భిణీ స్త్రీలు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు, ముఖ్యంగా గర్భస్థ శిశువులో లోపాలను గుర్తించే స్కానింగ్‌ను నిర్దిష్ట సమయంలో తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. గర్భిణీల శారీరక ఆరోగ్యంతో పాటు ప్రసవానంతర దశలో మానసిక ఆరోగ్యంపైనా ప్రత్యేక శ్రద్ధ అవసరమని చెప్పారు. శిశువుల తల్లులకు మానసిక ఆరోగ్యం, పోషణపై అవగాహన కల్పించడం ద్వారా కుటుంబ ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. సిజేరియన్ ప్రసవాల సంఖ్యను తగ్గించి, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించే దిశగా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు. అలాగే కుటుంబ నియంత్రణపై విస్తృత అవగాహన కల్పించడం ద్వారా తల్లి–శిశు ఆరోగ్యం మెరుగుపరచవచ్చని తెలిపారు. మహిళల ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేయాలని, వైద్య ఆరోగ్య సిబ్బంది మరింత బాధ్యతతో పని చేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. నగర మేయర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా సురక్షిత మాతృ దినోత్సవాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సృష్టిలో మాతృత్వం అనేది మహిళలకు దేవుడిచ్చిన గొప్ప వరం అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా శిశు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని అన్నారు. తల్లి బిడ్డలు క్షేమంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం ఉంటుందని ఆలోచనతో ఆరోగ్యవంతమైన తెలంగాణ కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉన్నప్పుడు సురక్షిత మాతృత్వం కోసం పెద్దలు ప్రత్యేక శ్రద్ధ తీసుకునే వారని పేర్కొన్నారు. మాతా శిశు సంరక్షణకు సంబంధించిన కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ విద్య వైద్యం అనేవి ప్రపంచంలోనే ఎంతో విలువైనవని అన్నారు. 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అన్నారు. సమస్యల పరిష్కారానికి కార్యక్రమాన్ని చేపట్టారని పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన అంశాలతో పాటు మరెన్నో కార్యక్రమాలను తీసుకున్నారని తెలిపారు. 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాలలో పాల్గొంటూ వస్తున్నామని పేర్కొన్నారు. 200 కోట్ల రూపాయలను ఇంటిగ్రేటెడ్ స్కూల్ లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు ఇచ్చినప్పుడు వాటి గురించి పూర్తి వివరాలు తెలుసుకున్నామని అన్నారు. పేద కుటుంబాలకు చెందిన వారికి ఆరోగ్యంపై అవగాహన కల్పించాలన్నారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి ప్రత్యామ్నాయంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి విషయమై ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష చేస్తున్నామని పేర్కొన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అవసరమైన అన్ని వసతులు కల్పించి త్వరగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూలి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సూచనల మేరకు 99 రోజుల కార్యచరణ లో భాగంగా సురక్షిత మాతృత్వ దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేకంగా కార్యశాలన నిర్వహించినట్లు తెలిపారు. శిశు, మహిళల ఆరోగ్యానికి సంబంధించి ఆరు అంశాలతో కార్యాశాల నిర్వహించగా పాల్గొన్న కార్పొరేటర్లు, సర్పంచులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, మహిళ అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజరు వైద్యులతో ఆయా అంశాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలపై వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కార్యచరణ రూపొందించ నున్నట్లు తెలిపారు. సమావేశంలో సురక్షిత మాతృత్వానికి సంబంధించిన అంశాలపై రూపొందించిన పోస్టర్లను ఎంపీ కడియం కావ్య, మేయర్ సుధారాణి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, తదితరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, మహిళా కార్పొరేటర్ లు ఏనుగుల మానస రాంప్రసాద్, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మన్మోహన్ రాజు, గైనకాలజిస్టుల అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ సంధ్యారాణి, పూర్వ అధ్యక్షురాలు డాక్టర్ శ్రీలక్ష్మి, హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీరెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మదన్ మోహన్ రావు డాక్టర్ ప్రదీప్ రెడ్డి డాక్టర్ రుబీనా , డాక్టర్ హిమబిందువడాక్టర్ ప్రభుదాస్తదితరులతో పాటు మహిళా సర్పంచ్ లు, మహిళా ఎస్ ఐ లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు,ఇతర మహిళా అధికారులు, అశోక్ రెడ్డి హాజరయ్యారు.

# వర్ధన్నపేట సీహెచ్‌సీ తనిఖీ చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే

- బయోమెట్రిక్ హాజరు అమలు కాకపోవడం పై కలెక్టర్ అసంతృప్తి
- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**మహా వరంగల్ బ్యూరో:** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వర్ధన్నపేట సీహెచ్‌సీ ఏరియా ఆసుపత్రిని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కలిసి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఇన్‌పేషెంట్స్‌తో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. వైద్యులు సమయపాలన పాటించడం తప్పనిసరి అని, ప్రభుత్వ ఆసుపత్రులు ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా సేవలు అందించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, ఆసుపత్రిలో బయోమెట్రిక్ హాజరు సక్రమంగా అమలు కాకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. బాధ్యులైన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, విధుల్లో నిర్లక్ష్యం వహించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 6 నుండి 12 వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక శుభ్రత ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతూ, పనికిరాని మరియు చెడిపోయిన వస్తువులను కండెమ్నేషన్ ప్రక్రియ ద్వారా తొలగించి, సంబంధిత నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.
రోగులకు సమయానికి చికిత్స అందేలా చూడడం, ఔషధాల లభ్యత, సిబ్బంది హాజరు, ఆసుపత్రి పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆసుపత్రి వార్డులను సందర్శించి, సిబ్బంది అందరూ ఐడెంటిటీ కార్డులు ధరించి విధులకు హాజరు కావాలని సూచించారు. సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేసేలా చూడాలని, ఆసుపత్రిలో ఆడియో అనౌన్స్‌మెంట్ వ్యవస్థ ఏర్పాటు చేసి టోల్‌ఫ్రీ నంబర్‌ను ప్రజలకు తెలియజేయాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. తదనంతరం వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించి, అందరూ అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా సేవలందించాలని సూచించారు. ప్రజలు వైద్యులను ప్రాణాలు కాపాడే దేవుళ్లుగా నమ్ముతారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రాంరెడ్డి, జీఎం ఇండస్ట్రీస్ నరసింహమూర్తి, డీఎంఅండ్‌హెచ్‌ఓ సాంబశివరావు, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ కే. రమణమూర్తి, సీహెచ్‌సీ సూపరింటెండెంట్ నరసింహస్వామి, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# ఎంజీఎంలో ఆర్థోపెడిక్, నెఫ్రాలజీ సేవలు భేష్

**మంత్రి, హెల్త్ సెక్రటరీ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాలు**

**వైద్య సిబ్బందిని సన్మానించిన జిల్లా కలెక్టర్**

**మహా వరంగల్ బ్యూరో:** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక హెల్త్ వీక్ లో భాగంగా మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి దామోదర రాజనర్సింహ, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా చంగ్ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ సేవా పురస్కారం ఎంజిఎం ఆసుపత్రి, కేయంసి ఆర్థోపెడిక్ విభాగం, నెఫ్రాలజీ విభాగాలకు అందజేశారు. సంవత్సర కాలంలో రాష్ట్రంలోనే అత్యధికంగా ఆర్థోపెడిక్ విభాగం 653 మందికి కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగింది. అలాగే నెఫ్రాలజి విభాగం 24709 మందికి డయాలసిస్ సేవలు అందించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆర్థోపెడిక్ విభాగం తో పాటు నెఫ్రాలజీ విభాగాల కు చెందిన వైద్య సిబ్బందిని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద చేతుల మీదుగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధిక ఖర్చుతో కూడుకున్న కీళు మార్పిడి సర్జరీలను ఉచితంగా ఎంజీఎం ఆసుపత్రిలో రాష్ట్రస్థాయిలోనే అత్యధిక మంది పేద రోగులకు నిర్వహించడం, అలాగే నెఫ్రాలజీ విభాగంలో రాష్ట్ర స్థాయిలోనే అధికంగా డయాలసిస్ సేవలను అందించి రాష్ట్ర స్థాయి అవార్డు పొందడం అభినందనీయం అని పేర్కొన్నారు. అలాగే ఆసుపత్రికి మిగతా విభాగాలకు చెందిన వైద్యులు కూడా మెరుగైన సేవలు అందించి పేద ప్రజలకు ఉత్తమమైన నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించాలని కోరారు. ఆసుపత్రిలోని సేవల విషయంలో గాని, మౌళిక సదుపాయాలలో గానీ, కావలసిన పరికరాల విషయంలో ఇబ్బందులు ఉంటే, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొనివచ్చిన సమస్యలను తీర్చడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ కలెక్టర్ (రెవెన్యూ) సంధ్యారాణి, అడిపినల్ కలెక్టర్ (లోకల్ బాడీస్ వి.వై.గణేష్, జిల్లా వైద్యాధికారి డా. సాంబశివ రావు, కేయంసి ప్రిన్సిపాల్, యంజియం ఆసుపత్రి సూపరింటెండెంట్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. అనిల్ బాలరాజ్, ఆర్థోపెడిక్ హెచ??వడి డా. రాంకుమార్ రెడ్డి, నెఫ్రాలజీ వైద్యులు డా. మల్లీశ్వర్, డా. కుమారస్వామి, ఇతర విభాగాల వైద్యాధికారులు, ఆర్యాంవోలు, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
9-4-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
వరంగల్
మహా పత్రిక
ANN తెలుగు




# జనగణన హౌజ్ బ్లాక్ లిస్టింగ్‌పై సమీక్ష

**మహా వరంగల్ బ్యూరో:** హన్మకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌చార్జ్ కమిషనర్ బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జనగణన హౌజ్ బ్లాక్ లిస్టింగ్ పై సమావేశం నిర్వహించి టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు తదితర అధికారులకు కీలక దిశానిర్దేశం చేశారు. జిడబ్లుఎంసి లోని మొత్తం 67 రెవెన్యూ వార్డుల పరిధిలో ఉన్న గృహ సముదాయాలు (హౌసింగ్ బ్లాకులు) పూర్తిగా కవర్ అయ్యే విధంగా సమగ్ర మ్యాపింగ్ చేపట్టాలని ఆదేశించారు. ఏ ఒక్క ఇల్లు కూడా మిస్ కాకుండా ఉండేలా, ప్రతి వార్డుకు సంబంధించిన రెవెన్యూ సిబ్బంది, ఆర్‌వోలు, ఆర్‌ఐలు, బిల్ కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్లు అందరితో సమన్వయం చేసుకొని పని చేయాలని సూచించారు. టౌన్ ప్లానింగ్ అధికారులు ఫీల్డ్ స్థాయి సిబ్బందితో కలిసి మ్యాప్ ఆధారంగా ప్రతి రెవెన్యూ వార్డు సరిహద్దులను ఖచ్చితంగా నిర్ధారించాలన్నారు. ఈ ప్రక్రియలో ఒక్కో రెవెన్యూ బౌండరీలో ఎన్ని హౌసింగ్ లే అవుట్ బ్లాకులు ఏర్పడుతున్నాయో స్పష్టంగా గుర్తించి, వాటిని సరిగ్గా వర్గీకరించాలని చెప్పారు. బౌండరీలు దాటకుండా, క్లారిటీ తో పాటు ఖచ్చితత్వంతో బ్లాకుల విభజన జరగేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే, ఈ ప్రక్రియపై సంబంధిత సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఫీల్డ్ స్థాయిలో ఎలాంటి సందేహాలు లేకుండా పనిని వేగవంతం చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ ప్రక్రియలో పారదర్శకత, సమన్వయం, ఖచ్చితత్వం అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓరుగల్లు ఎయిర్ పోర్ట్‌కు.. మూడునెలల్లో ముహూర్తం

**వరంగల్, మహా:** వరంగల్ ఎయిర్ పోర్ట్ పనులకు త్వరలో శ్రీకారం చుట్టనున్నారు. మూడుమాసాల్లో పనులు ప్రారంభించబోతున్నామని కేంద్ర మంత్రులు ఇద్దరూ ఒకేసారి ప్రకటించగా, వచ్చే ఏడాది చివరినాటికి ఓరుగల్లు నుండి విమానాలు రయ్ రయ్ మంటూ ఎగరనున్నాయి. తెలంగాణలో ఇక ఒకే ఒక్క విమానాశ్రయం అనే మాట వినిపించదని, రాష్ట్రంలోని ప్రధాన జిల్లాల నుంచి విమానాలు ఎగిరే రోజులు అతి దగ్గర్లోనే ఉన్నాయని కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, కె. రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. వరంగల్‌లో మరో మూడు నెలల్లోనే పనులు ప్రారంభిస్తామని ఉద్ఘాటించిన మంత్రులు.. తెలంగాణ గగనతల వికాసానికి కేంద్రం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని చాటిచెప్పారు." బుధవారం ఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సంయుక్తంగా మీడియా సమావేశాన్ని నిర్వహించి, రాష్ట్రంలోని పలు పెండింగ్ విమానాశ్రయాల పురోగతిని వివరించారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా తెలంగాణలో కేవలం హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం మాత్రమే ప్రధాన సేవలందిస్తుండటంపై కేంద్రం దృష్టి సారించింది. తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేరుస్తూ, ప్రాంతీయ అనుసంధానతను బలోపేతం చేయాలన్న ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచన మేరకు వరంగల్ విమానాశ్రయ పనులు వేగవంతం చేస్తున్నట్లు మంత్రులు ప్రకటించారు. మరో మూడు నెలల్లోనే వరంగల్ విమానాశ్రయానికి భూమిపూజ నిర్వహించనున్నట్లు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఇది ఉత్తర తెలంగాణ వాసులకు, ముఖ్యంగా పర్యాటక, విద్యా రంగాలకు గొప్ప వరంగా మారనుంది. పెద్దపల్లి జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటుకు సంబంధించి కూడా ముందడుగు పడింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన స్థలాన్ని కేంద్ర బృందం పరిశీలించిందని, ప్రాథమికంగా అది ఫీజిబిలిటీ రిపోర్టులో అనుకూలంగా వచ్చిందని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా లిఖితపూర్వక సమాధానం అందగానే తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. సాధారణంగా విమానాశ్రయానికి 600 నుంచి 700 ఎకరాలు అవసరమని, అయితే భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని పెద్ద విమానాలు దిగాలంటే 1200 ఎకరాల వరకు భూమి సేకరించాలని సూచించారు. కాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చూపించిన స్థలం సాంకేతికంగా అనుకూలం కాదని ఆ విషయాన్ని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టం చేశామని వివరించారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో విమానాశ్రయాల ఏర్పాటు ద్వారా పర్యాటకం, వ్యాపారం మెరుగుపడుతాయని, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.